Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

మంగళవారం, 29 ఏప్రిల్, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## అమరావతికి మహర్దశ

అమరావతి, ఏప్రిల్ 28, (వాయిస్ టుడే): ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన ఖరారయింది. మే 2వ తేదీన ప్రధాని అమరావతి పర్యటనకు వస్తున్నారు. రాజధాని పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం కూడా అధికారికంగా ప్రకటిచింది. ప్రధాని సాయంత్రం నాలుగు గంటలకు అమరావతికి చేరుకుని దాదాపు రెండు గంటల పాటు అక్కడే ఉంటారు. అయితే ప్రధాని మోదీ ఈసారి కీలక ప్రకటనలు చేయనున్నారని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ కు గత ఐదేళ్లుగా రాజధాని లేకుండా పోయింది. అమరావతిలో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి. 2014లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిన తర్వాత వచ్చి నాలుగు మాటలు, మూట మట్టి ఇచ్చి, నీళ్లు ఇచ్చిపోయారన్న విమర్శలు అప్పట్లో బలంగానే వినిపించాయి.

# మాట ఇస్తే నిలబడతా...



**హైదరాబాద్, ఏప్రిల్ 28:** ఎల్కతుర్తి సభలో కేసీఆర్ అంతా అక్కసే వెళ్లగక్కారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్ పలు అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. కేసీఆర్ ఖజానాను లూటీ చేసి పోయి ఇప్పుడు అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు. తాను ఇంకా ఇరవై ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని రేవంత్ నమ్మకం వ్యక్తం చేశారు. ప్రజలు పదేళ్లు చాన్స్ ఇస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. కేటీఆర్, హరీష్ రావులను పిల్లగాళ్ళు అని కేసీఆర్ అన్నాడు. మరి వారినేందుకు అసెంబ్లీకి పంపిస్తున్నాడని ప్రశ్నించారు. సంవత్సరంన్నర నుండి పథకాలు తీసుకొచ్చాం. ఇప్పుడు వాటన్నింటిని స్ట్రీమ్ లైన్ చేస్తున్నామని తెలిపారు. తాను చట్టప్రకారమే నడుచుకుంటానని..అరెస్టులు చేయమని డిమాండ్ వస్తోందని అరెస్ట్ చేయించలేనని స్పష్టం చేశారు. చేసిన పనులు చెప్పుకోవడంలో కొంత వెనకపడ్డామని. స్పీడప్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికార యంత్రాంగాన్ని స్ట్రీమ్ లైన్ చేశామని తెలిపారు. కొంత మంది అధికారుల తీరు గురించి తనకు తెలుసని అయినా తప్పనిసరి పరిస్థితుల్లో కొనసాగించాల్సి వస్తోందన్నారు. కేసీఆర్ మాటల్లో స్పష్టత లేదని.. రాష్ట్ర ఖజానాను కేసీఆర్ పూర్తిగా ఖాళీ చేసి, ఇప్పుడు ఆ నిందను కాంగ్రెస్ ప్రభుత్వంపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడుతున్నారని రేవంత్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి, తనకు మధ్య దూరం పెరిగిందంటూ వస్తున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. రాహుల్ గాంధీతో తనకు ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని స్పష్టం చేశారు.అవసరాలకు అనుగుణంగా కేసీఆర్, ప్రధాని నరేంద్ర మోదీ తమ వైఖరిని మార్చుకుంటున్నారని విమర్శించారు. దేశానికి దివంగత ప్రధాని ఇందిరా గాంధీ లాంటి నాయకత్వం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికలకు చివరి 6 నెలు నా పాలనపై చర్చ జరుగుతుందని వ్యాఖ్యానించారు. నక్సలైటన్లను ఏరివేసే ఆపరేషన్ కగార్ అంశం పై జాతీయ స్థాయిలో చర్చ జరగాలని రేవంత్ అన్నారు. కగార్ పై మా పార్టీ నిర్ణయం తీసుకున్నాక ప్రభుత్వ విధానం ప్రకటిస్తామన్నారు. నేను కమిట్మెంట్ ఇస్తే చేసి తీరుతానని పార్టీ నేతలకు భరోసా ఇచ్చారు. అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్సీ ఇస్తా అని చెప్పాను. ఇప్పించానన్నారు. అయితే కొంత మంది కాంగ్రెస్ నేతలు దారి తప్పుతున్నారని అన్నారు. పదవుల కోసం బ్లాక్ మెయిల్ చేసేలా మాట్లాడితే పదవులు రావన్నారు. నియోజకవర్గాల్లో తిరగండి అంటే హైదరాబాద్‌లో తిరుగుతున్నారని.. ఎమ్మెల్యే అయ్యాక మనోడు.. మందోడు అని ఉండదని స్పష్టం చేశారు. సీఎల్పీ సమావేశంలో అందర్నీ అప్రమత్తం చేస్తున్నా మార్పు రావడం లేదన్నారు. ప్రభుత్వ పథకాలను ఎమ్మెల్యేలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలని, వారు వెళితేనే పథకాలు ప్రజల్లోకి వెళతాయని అన్నారు. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయని అన్నారు. ఇష్టానుసారంగా మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని హెచ్చరించారు.



## మిస్ ఇండియా పోటీలకు ముస్తాబవుతున్న హైదరాబాద్

**హైదరాబాద్:** హైదరాబాద్ నగరం 72వ మిస్ వరల్డ్-2025 పోటీల కు ఆతిథ్యం ఇవ్వడానికి సర్వం సిద్ధమైంది. మే 7వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు ఈ ప్రతిష్ఠాత్మకమైన అందాల పోటీలు జరగనున్నాయి. ఈ వేడుకకు ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 140 దేశాలకు చెందిన అందమైన మహిళలు తరలిరానున్నారు. పోటీలో పాల్గొనే కంటెస్టెంట్స్ మే 6,7 తేదీల్లో హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. మిస్ వరల్డ్ పోటీల ప్రాముఖ్యతను చాటేందుకు ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవాతో పాటు మిస్ ఇండియా 2023 విజేత నందిని గుప్తా ప్రచార కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. పోటీలు ప్రారంభం కావడానికి కేవలం 8 రోజులే సమయం ఉండటంతో, ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. నగరంలో అంతర్జాతీయ స్థాయికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ గ్రాండ్ ఈవెంట్‌ను విజయవం తంగా నిర్వహించడానికి నిర్వాహకులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ప్రపంచంలోని అందమైన మహిళలందరూ ఒకే వేదికపై సందడి చేయనున్న ఈ పోటీలు హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపును తీసుక రానున్నాయి. ఈ అద్భుతమైన వేడుక కోసం నగర ప్రజలు ఎంతో ఆసక్తి గా ఎదురుచూస్తున్నారు.

## కెసిఆర్ ప్రసంగంలో పస లేదు : సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** బీఆర్ఎస్ రజతోత్సవ సభలో భాగంగా కేసీఆర్ ఇచ్చిన ప్రసంగంపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ స్పీచ్‌లో అసలు పసలేదని, తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనుల వల్ల ఉన్న కడుపుమంటే కనిపిస్తోందంటూ మండి పడ్డారు. అంతేకాకుండా కర్రెగుట్ట ఆపరేషన్ ఆపాలని, శాంతి చర్చలకు తాము సిద్ధమంటూ మావోలు పంపిన లేఖపై కూడా స్పందించారు. ఈ శాంతి చర్చల విషయం పై పార్టీ హైకమాండ్‌కు సమాచారం ఇస్తామని, ఆ తర్వాత ఈ విషయంలో ఎలాంటి స్టాండ్ తీసుకో వాలో డిసైడ్ అవుతామని చెప్పారు. శాంతి చర్చల అంశం పై పార్టీ హైకమాండ్ కి కూడా సమాచారం ఇస్తాం. పార్టీ ఏం నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉండాలి. అధిష్టానం కి పీస్ కమిటీ రిక్వెస్ట్ నీ పంపిస్తాం. ఆ వ్యవహారం అంతా జానారెడ్డి.. కేకే చూస్తారు. కేసీఆర్ కి నేను సీఎం అయిన రెండో రోజే గుండె పగిలింది. ఇప్పుడు రాష్ట్రం లో జరుగుతున్న అనర్థాల కు కేసీఆర్ కారణం. ఖజానా అంతా లూటీ చేసింది ఆయన కాదా, కేసీఆర్ స్పీచ్ అంత అక్కసు తో మాట్లాడినట్టు ఉందన్నారు. కేసీఆర్ సభకు ఎన్ని అంటే అన్ని బస్సులు ఇచ్చాం. ఆర్టీసీకి ఆదాయం కూడా వచ్చింది. బస్సులు ఆపితే సభ ఆగిపోతుంది అని అనుకునేంత ఆలోచన వాళ్ళది అని అన్నారు. ఖమ్మంలో రాహుల్ గాంధీ సభ కు వాళ్ళు కనీసం బస్సులు కూడా ఇవ్వలేదు. ఆదివారం కేసీఆర్ తన అక్కసు మొత్తం కక్కాడు. కేటీఆర్, హరీష్ లను పిల్లగాల్లు అని కేసీఆర్ అన్నాడు. మరి ఆ పిల్లగాళ్ళను అసెంబ్లీ కి ఎందుకు పంపిస్తున్నాడు. కేసీఆర్ స్పీచ్ లో పస లేదు సంవత్సరన్నరగా పథకాలు తీసుకొచ్చాం. ఇప్పుడు వాటన్నిటిని స్ట్రీమ్ లైన్ చేస్తున్నాం. ప్రపంచంలో ఇంధిరా గాంధీ కి మించిన యోధురాలు లేదు. ఒక దేశాన్ని ఓడించిన చరిత్ర ఇందిరా గాంధీదే. కేసీఆర్, మోడీ, వాళ్ళ అవసరాలకు అనుగుణంగా మాట్లాడుతారు. నాకు రాహుల్ గాంధీ మధ్య మంచి రిలేషన్ ఉంది. ఇది ఎవరూ నమ్మాల్సిన అవసరం లేదు అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన స్కీం లు ఏ రాష్ట్రంలో అమలు లో లేవు, చివరి 6 నెలలు వీటి పై చర్చ జరుగుతుంది. కగార్ అంశం పై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి. కగార్ పై మా పార్టీ నిర్ణయం తీసుకున్నాక ప్రభుత్వ విధానం ప్రకటిస్తాం. పదేళ్లు మాకు కూడా అవకాశం ఇస్తారు ప్రజలు. పదేళ్లలో ఆయన చేసిన విధ్వంసం సెట్ చేయడానికే ఏడాది సరిపోయింది. కేటీఆర్, హరీష్ లు చిన్న పిల్లలు అసెంబ్లీకి వస్తున్నారు అని నేను ముందే చెప్పాను కేసీఆర్ కూడా ఆదివారం రజతోత్సవ సభలో అదే చెప్పారు.

## మైనంపల్లి వ్యాఖ్యలతో రాజకీయ రగడ!



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే):** తెలంగాణ రాజకీయ వేదిక మరోసారి ఉత్కంఠకు కేంద్రబిందువైంది. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) వరంగల్‌లో నిర్వహించబోయే సభ కాంగ్రెస్ నాయకులలో ఆందోళన రేకెత్తిస్తోంది. కేసీఆర్ ఏం మాట్లాడతారు, ఎలాంటి రాజకీయ వ్యూహాలను ప్రకటిస్తారనే టెన్షన్ కాంగ్రెస్ శిబిరంలో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో, బీఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావు, 'వచ్చే ఎన్నికల్లో అధికారం బీఆర్ఎస్‌దే' - మిగతా 2వ పేజీలో

## ప్రధానితో రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ భేటీ



**న్యూ డిల్లీ ఏప్రిల్ 28:** జమ్మూకశ్మీర్ లో ఉగ్రవాదుల దాడి అనంతరం ప్రస్తుతం జమ్మూకశ్మీర్ క్రమంగా కోలుకుంటోంది. కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రధానిని కలిసి ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న భద్రతా పరిస్థితిని పూర్తిగా వివరించారు. ఏప్రిల్ 22న 26 మందిని బలిగొన్న టెర్రరిస్ట్ ల దాడి వెనుకఉన్న కుట్రదారులను శిక్షించేందుకు భారత ప్రభుత్వం ఆలోచిస్తున్న తరుణంలో ఈ బ్రీఫింగ్ జరిగింది. ఈ దాడికీ, సరిహద్దు ఆవలి దేశంతో గల సంబంధాలు కీలకం అని పేర్కొంటూ, భయంకరమైన టెర్రర్ దాడి పట్ల దేశంలోనూ,విదేశాలలోనూ విస్తృతంగా వ్యక్తమైన తీవ్ర ఆగ్రహం నేపథ్యంలో దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని భారత్ స్పష్టంచేసింది.ప్రధానితో రక్షణమంత్రి భేటీపై అధి కార ప్రకటన ఏదీ వెలువడలేదు. పహల్గామ్ దాడికి పాల్పడిన ఉగ్రవా దులు, కుట్రదారులకు గట్టిగా శిక్ష తప్పదని ప్రధాని మోదీ మన్ కా బాత్ కార్యక్రమంలో స్పష్టంచేశారు. టెర్రరిస్ట్ లపై పోరులో మొత్తం ప్రపంచం 140 కోట్ల భారతీయులకు అండగా నిలుస్తోందని ప్రధాని అన్నారు.

## ఆనాటి ధరణితో రైతులకు కష్టాలు.. ఈనాటి భూ భారతితో సుఖాలు

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**అశ్వారావుపేట ఆ ఏప్రిల్ 28:** బీనాటి ధరణితో రైతులకు ఏర్పడిన కష్టాలకు ఈనాటి భూ భారతితో సుఖాలు చేకూరుతాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం - 2025లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ గిరిజన ప్రాంతంలో గిరిజనులు, గిరిజనేతరులు తరతరాలుగా అన్నదమ్ములుగా, అక్కాచెల్లెళ్లుగా జీవిస్తుంటే మాయదారి ధరణి వచ్చిన వారు శత్రువులుగా చేసుకునే విధంగా ఆనాటి చట్టంలో లొసుగులు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు, కష్టాలు పడ్డ మాట వాస్తవం అని అన్నారు. దాని వల్ల గత ఎన్నికల్లో ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదవాడి కన్నీరు తుడిచే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే నిజమైన చట్టాన్ని భూ భారతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేశామని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 5 లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తహశీల్దార్లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించడం ద్వారా దరఖాస్తులను సేకరించి వాటి పరిష్కరిస్తారని అన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పరిష్కారాలు చూపుతామన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మే రెండవ తేదీ నుండి హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 నాటికి పరిష్కరిస్తామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుజాతనగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని అన్నారు.

## ముమ్మరంగా స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ కోచింగ్ క్యాంప్స్

### మే 1వ తేదీ నుండి జూన్ 6 వరకు 33 జిల్లాలలో స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ క్యాంపులు



**హైదరాబాద్ ఏప్రిల్ 28:** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జంట నగరాల్లోని అన్ని స్టేడియాల్లో మరియు 33 జిల్లాలలో మే 1వ తేదీ నుండి జూన్ 6 వరకు వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేన రెడ్డి తెలిపారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు 2025 పోస్టర్ రిలీజ్ మరియు క్రీడా సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి , వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సోనీ బాలాదేవితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనల మేరకు యువకులు క్రీడాకారులు విద్యార్థులు ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా స్పోర్ట్స్ అథారిటీ ఏర్పాట్లు చేస్తోందని అన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం, 29 ఏప్రిల్, 2025

# ఏప్రిల్ 30న శ్రీవారి సేవ జూన్ నెల కోటా ఆన్‌లైన్‌లో విడుదల

శ్రీవారి సేవ స్వచ్ఛంద సేవ జూన్ నెల ఆన్‌లైన్ కోటాను ఏప్రిల్ 30న టీటీడీ విడుదల చేయనుంది



**విడుదల సమయ వివరాలు:** తిరుపతి, జనరల్ శ్రీవారి సేవ (తిరుమల మరియు తిరుపతి) – ఉదయం 11:00 గంటలకు – నవనీత సేవ (మహిళలకు మాత్రమే) – మధ్యాహ్నం 12:00 గంటలకు – పరకామణి సేవ (పురుషులకు మాత్రమే) – మధ్యాహ్నం 1:00 గంటలకు – గ్రూప్ లీడర్ సేవ (కొత్తగా ప్రారంభించిన సేవ) – మధ్యాహ్నం 2:00 గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు శ్రీవారి సేవ యొక్క నాణ్యతను మెరుగుపరిచి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో టీటీడీ అధికారులు శ్రీ సత్యసాయి సేవా సంస్థ (పుట్టపర్తి), ఇషా ఫౌండేషన్ (కోయంబత్తూర్), ఆర్ట్ ఆఫ్ లివింగ్ (బెంగళూరు) వంటి ప్రఖ్యాత సంస్థలను సందర్శించి అధ్యయనం చేశారు. ఈ అధ్యయనం ఆధారంగా శ్రీవారి సేవలో కొన్ని ముఖ్యమైన మార్పులను టీటీడీ తీసుకొచ్చింది. ఈ మార్పులు ఏప్రిల్ 30న కొత్తగా రూపొందించిన

**అప్లికేషన్ ద్వారా అమలులోకి రానున్నాయి. ముఖ్యాంశాలు**

**ఇకపై "గ్రూప్ లీడర్స్‌గా" సీనియర్ సేవకులు**

గత రెండు సంవత్సరాలుగా పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు సేవలో పాల్గొంటున్నారు. వయస్సు 45 సంవత్సరాలు నుంచి 70 సంవత్సరాల మధ్య ఉన్న వారు నమోదు కావచ్చు. ఇప్పుడు వీరిని "గ్రూప్ లీడర్స్" అని పిలుస్తారు. వీరు 15 రోజుల, ఒక నెల లేదా మూడు నెలల వ్యవధిలో సేవ చేయడానికి ఆన్‌లైన్‌లో ఎంపిక చేసుకోవచ్చు. గ్రూప్ లీడర్స్ బాధ్యతలు ఈ గ్రూప్ లీడర్స్ శ్రీవారి సేవకుల పనిని పర్యవేక్షించడం, సేవకు వారి హాజరు తీసుకోవడం, మరియు ప్రతి ఒక్క సేవకుని/సేవకురాలి పనితీరును మూల్యాంకనం చేయడం వంటి బాధ్యతలు నిర్వహిస్తారు. పరకామణి సేవలో జనరల్ పురుష సేవకులకు అవకాశం. కనీసం పదో తరగతి విద్యార్హత కలిగిన పురుషులకు పరకామణి సేవలో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని టీటీడీ నిర్ణయించింది.

# మైనంపల్లి వ్యాఖ్యలతో రాజకీయ రగడ!

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు ఆన్ లైన్ ద్వారా అని ధీమా వ్యక్తం చేస్తూ కాంగ్రెస్‌ను సవాల్ చేశారు. అదే సమయంలో, మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, 'కేసీఆర్ అందరి నెత్తిమీద రూ.2 లక్షల అప్పు చేసి ఎత్తుకొని వెళ్లిపోయాడు' అని వివాదాస్పద వ్యాఖ్య చేసి, రాజకీయ చర్చలను మరింత రసవత్తరం చేశారు.బీఆర్ఎస్ 25వ వార్షికోత్సవ సందర్భంగా వరంగల్‌లో నిర్వహించబోయే కేసీఆర్ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక ఘట్టంగా మారింది. కేసీఆర్ తన ప్రసంగంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను లేవనెత్తి, కొత్త హామీలతో ప్రజలను ఆకర్షించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ మౌనం వీడి, సభల ద్వారా ప్రజల్లోకి వెళ్తుండటం కాంగ్రెస్ నాయకులను కలవరపెడుతోంది. కేసీఆర్ గతంలో తన వాగ్ధాటితో ప్రజలను సమర్థవంతంగా ఆకర్షించిన చరిత్ర ఉంది.ఈ సభలో కాంగ్రెస్ హామీలైన ఆరు గ్యారంటీల అమలులో జాప్యం, రైతు రుణమాఫీ వైఫల్యం, మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్‌పై విమర్శలను కేసీఆర్ ప్రధాన అస్త్రాలుగా ఉపయోగించవచ్చు. బీఆర్ఎస్ నాయకులు ఈ సభను బోనాలు, బతుకమ్మ వంటి సాంస్కృతిక ఉత్సవాలతో పోల్చుతూ, ప్రజలు భారీగా హాజరవుతారని ధీమా వ్యక్తం చేస్తున్నారు.మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేస్తూ, 'కేసీఆర్ అందరి నెత్తిమీద 2 లక్షల అప్పు చేసి ఎత్తుకొని వెళ్లిపోయాడు' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్య రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక భారం గురించి సూచిస్తూ చేసినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర అప్పు 2014లో 75,577 కోట్ల నుంచి2023 నాటికి 7 లక్షల కోట్లకు పెరిగిందని ఆరోపిస్తున్నారు.మైనంపల్లి వ్యాఖ్యలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండించింది. మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి మైనంపల్లి వ్యాఖ్యలపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మైనంపల్లి వ్యాఖ్యలను సోషల్ మీడియాలో ఖండిస్తూ పోస్ట్ చేసిన బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్త మ్యాకల నర్సింగ్‌రావుపై పోలీసులు దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి, దీనిపై కేటీఆర్ స్పందించి నర్సింగ్ రావుకు అండగా నిలిచారు.మరోవైపు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి, 'టెన్షన్ పడవద్దు, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది' అని ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు బీఆర్ఎస్ క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపాయి. హరీశ్ వ్యాఖ్యలు కాంగ్రెస్‌పై రాజకీయ ఒత్తిడిని పెంచుతూ, బీఆర్ఎస్ ఇంకా రాజకీయంగా బలంగా ఉందని సందేశం ఇస్తున్నాయి.కేసీఆర్ సభ ద్వారా బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.ఆరు గ్యారంటీల విమర్శ: కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో జాప్యం, రైతు రుణమాఫీలో వైఫల్యాలను బీఆర్ఎస్ ప్రధాన ఆయుధంగా ఉపయోగించనుంది.కేసీఆర్ వరంగల్ సభ తెలంగాణ రాజకీయాల్లో కొత్త రణరంగానికి నాంది పలకనుంది. మైనంపల్లి రోహిత్ వివాదాస్పద వ్యాఖ్యలు బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచాయి.



# కొండల్లో, గుట్టల్లో జల్లెడ పడుతున్నారు

**వరంగల్ , ఏప్రిల్ 28 (వాయిస్ టుడే):** కర్రెగుట్టల్లో భద్రతా దళాల కూంబింగ్ ఆరో రోజూ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా జవాన్లు భారీ సొరంగాన్ని గుర్తిం చారు. మావోయిస్టులు ఇన్నాళ్లు ఇక్కడే తలదాచుకున్నట్టు అనుమానిస్తున్నారు. హిడ్మా తప్పించుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. ఛత్తీస్‌గఢ్– తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్టల్లో ఆరో రోజూ కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం బ్లాక్ హిల్స్ అడవుల్లో ముమ్మరంగా గాలింపు చేపట్టారు. ఈ గుట్టలను అన్నివైపుల నుంచి భద్రతా బలగాలు చుట్టుముట్టారు. ఈ నేపథ్యంలో కొత్త విషయం వెలుగు లోకి వచ్చింది. భద్రతా బలగాలు భారీ సొరంగాన్ని గుర్తిం చాయి. దాదాపు వెయ్యి మంది వరకు తలదాచుకు నేందుకు వీలుగా దీని నిర్మాణం ఉందిగుట్టలో పెద్ద మైదా నంతో విశాలంగా ఉన్న సొరంగాన్ని జవాన్లు గుర్తించారు. ఇందులో నీటి వసతి, ఇతర సౌకర్యాలున్నట్లు తెలుస్తోంది. కొన్ని నెలల పాటు మావోయిస్టులు ఈ సొరంగంలోనే ఉన్నట్లు భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. అటు ఈ గుట్టల్లో పెద్ద సంఖ్యలో ఉన్న మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్‌కు గురయ్యారని, వారి పరిస్థితి విషమంగా మారుతోందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. నిరంతరం జరుగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా.. మావోయిస్టులు ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ ఉండొచ్చని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. మావో యిస్టులు ప్రస్తుతం దాక్కున్న అన్ని కొండలను చుట్టుముట్టే వరకు.. ఈ ఆపరేషన్ కొనసాగించాలని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది.ఎంతో కష్టపడి కొంతమేరకు ఎక్కగలిగిన బలగాలు.. మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి. ఇప్పటి వరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే శనివారం భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతిచెందిన ట్లుగా ప్రచారం జరిగింది. కానీ అధికారిక ప్రకటన వెలువడలేదు.మరోవైపు కర్రిగుట్టల నుంచి మోస్ట్ వాంటెడ్ హిడ్మా సహా.. మావోయిస్టు దళాలు తప్పించుకున్నట్టు తెలుస్తోంది. భద్రతా బలగాల రాకను పసిగట్టి మకాం మార్చినట్లు సమాచారం. ఈ ఆపరేషన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మహిళా మావోయిస్టులు తప్ప మరెవరూ చనిపోలేదని.. పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. ఎండలు మండుతున్న వేళ ఆపరేషన్ చేపట్టిన బలగాలు కూడా నీరసించిపోతున్నాయి. రోజుల తరబడి నడకతో 100 మందికి పైగానే జవాన్లు వడదెబ్బ, డీహైడ్రేషన్‌కు గురయ్యారని తెలుస్తోంది. ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని.. ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది.రుద్రారం వరకు 90 కిలోమీటర్ల పొడవున ఉన్న కర్రెగుట్టలను తమ అధీనంలోకి తెచ్చుకునేందుకు.. బలగాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. దట్టమైన అడవులను జల్లెడ పడుతూ కొండలపైకి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాయి.భద్రతా బలగాలు అతి కష్టం మీద శనివారం సాయంత్రం కొంతమేరకు గుట్టలపైకి ఎక్కగలిగాయి. మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి.ఈ ప్రాంతంలో ఆపరేషన్ ప్రారంభించిన తర్వాత.. ఇప్పటి వరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు చెబుతున్నారు.కూంబింగ్ జరుగుతుండగా.. శనివారం భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతిచెందినట్లుగా ప్రచారం జరిగింది. కానీ.. ఇటు తెలంగాణ, అటు ఛత్తీస్‌గఢ్ పోలీస్ ఉన్నతాధికారులు నిర్ధారించలేదు.కర్రెగుట్టల అభయారణ్యంలో ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్‌ల ఏర్పాటు వేగంగా సాగుతున్నట్లు తెలుస్తోంది. నక్సల్స్‌కు కంచుకోటగా ఉన్న అబూజ్‌మడ్‌ను వీటితోనే ఛిన్నాభిన్నం చేశారు. అదే తరహాలో ఇక్కడా ఎఫ్ఓబీలు నెలకొల్పి మావోయిస్టులను నిలువరించాలని ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తోంది.బ్లాక్ హిల్స్ సమీపంలో ఇప్పటికే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీమారంపాడు, పూజారికాంకేర్, నంబి, గల్గం, తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగుప్పలో బేస్ క్యాంపులు కొనసాగుతున్నాయి.ప్రస్తుతం కర్రెగుట్టల కు అనుబంధంగా ఉన్న పామునూరు, తడపల, పెనుగోలు ప్రాంతాల్లో వాటి ఏర్పాటు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ క్యాంపుల్లో దాని పరిధికి అనుగుణంగా 500 నుంచి 1000 మంది జవాన్లతో భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌లో.రక్షణ దళానికి చెందిన అత్యాధునిక హెలికాప్టర్లు కీలక భూమిక పోషిస్తున్నాయి. నిత్యం గుట్టలపై చక్కర్లు కొడుతున్నాయి. మావోయిస్టులు బంకర్లలో దాక్కున్నారన్న అనుమానంతో వారిని బయటకు రప్పించేందుకు పెద్దఎత్తున బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్‌లను వినియోగిస్తున్నట్లు సమాచారం.డజన్ల సంఖ్యలో అధునాతన డ్రోన్లతో బ్లాక్ హిల్స్‌ను నిశితంగా పరిశీలిస్తున్నారు. ఈ ఆపరేషన్ మరో వారంపాటు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. బలగాలకు అందుకు సరిపడా సామాగ్రిని సిద్ధం చేసి పంపారు. ఈ ఆపరేషన్‌తో సమీప గిరిజన గ్రామాలు వణికిపోతున్నాయి.

# తీన్మార్ మల్లన్న x కేటీఆర్..




**హైదరాబాద్, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే):** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి వివాదం తలెత్తింది. కాంగ్రెస్ సస్పెండ్ చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్(నవనీత్ కౌర్ రావు) తనపై నకిలీ వీడియోలు సృష్టించి సోషల్ మీడియాలో విడుదల చేశారని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి నాయకులు కేటీ రామారావు (కేటీఆర్), జగదీశ్ రెడ్డిలపై కేసు నమోదు చేశారు. ఈ కేసును రద్దు చేయాలని కోరుతూ కేటీఆర్, జగదీశ్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఇరుపక్షాల వాదనలను పరిశీలించిన కోర్టు, తీన్మార్ మల్లన్నకు పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని నోటీసులు జారీ చేసింది. ఈ కేసు రాజకీయ, సామాజిక, మరియు చట్టపరమైన కోణాల నుంచి దృష్టిని ఆకర్షిస్తోంది.తీన్మార్ మల్లన్న, గతంలో జర్నలిస్ట్‌గా, ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్సీగా రాజకీయంగా చురుకుగా ఉన్నారు. ఆయన తన యూట్యూబ్ ఛానెల్, సోషల్ మీడియా ద్వారా ఆఖ నాయకులపై తీవ్ర విమర్శలు చేస్తూ ప్రజాదరణ పొందారు. 2024లో, తన వ్యక్తిగత, రాజకీయ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు నకిలీ వీడియోలు సృష్టించి సోషల్ మీడియాలో విడుదల చేశారని ఆరోపిస్తూ హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్, జగదీశ్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు.ఈ నకిలీ వీడియోలు మల్లన్నను అనైతిక కార్యకలాపాలతో ముడిపెట్టేలా, అతని రాజకీయ విశ్వసనీయతను దెబ్బతీసేలా రూపొందించబడ్డాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వీడియోలు వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో వైరల్ కావడంతో మల్లన్నకు గణనీయమైన నష్టం వాటిల్లిందని ఆయన వాదిస్తున్నారు.

**చట్టపరమైన చర్య:** ఈ ఫిర్యాదు భారతీయ దండనా స్మృతి సెక్షన్ 499 (పరువు నష్టం) మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్, 2000 కింద నమోదైంది. కేటీఆర్, జగదీశ్ రెడ్డి పిటిషన్: కేటీఆర్, జగదీశ్ రెడ్డి, ఆఖలో కీలక నాయకులుగా, ఈ ఆరోపణలను తప్పుడు, రాజకీయ ప్రేరేపితమైనవిగా తోసిపుచ్చారు. తాము ఈ నకిలీ వీడియోల సృష్టి లేదా విడుదలకు సంబంధం లేమని, మల్లన్న రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా తమపై కేసు నమోదు చేశారని వాదించారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ వారు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

**పిటిషన్ వాదనలు:** మల్లన్న ఆరోపణలకు ఆధారాలు లేవని, ఈ కేసు వారి రాజకీయ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు దాఖలు చేయబడిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసు కొనసాగితే తమపై అనవసర ఒత్తిడి పెరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

**హైకోర్టు చర్యలు:** తెలంగాణ హైకోర్టు ఈ కేసులో ఇరుపక్షాల వాదనలను విన్న తర్వాత, తీన్మార్ మల్లన్నకు నోటీసులు జారీ చేసింది. కోర్టు మల్లన్నను తన ఆరోపణలకు సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ సమర్పించాలని ఆదేశించింది. ఈ కౌంటర్‌లో నకిలీ వీడియోలకు సంబంధించిన ఆధారాలు, వాటిని కేటీఆర్ మరియు జగదీశ్ రెడ్డిలతో ముడిపెట్టే సాక్ష్యాలు ఉండాలని స్పష్టం చేసింది.

**ఆధారాల అవసరం..:** కోర్టు వీడియోల ఫోరెన్సిక్ విశ్లేషణ, సాంకేతిక నివేదికలు, మరియు ఇతర సాక్ష్యాలను సమర్పించాలని మల్లన్నను కోరింది. ఈ ఆధారాలు కేసు యొక్క చట్టపరమైన బలాన్ని నిర్ణయిస్తాయి.

**విచారణ షెడ్యూల్:** మల్లన్న కౌంటర్ దాఖలు చేసిన తర్వాత, కోర్టు తదుపరి విచారణ తేదీని నిర్ణయిస్తుంది. ఈ విచారణలో కేటీఆర్ మరియు జగదీశ్ రెడ్డి పిటిషన్‌పై తుది నిర్ణయం తీసుకోబడే అవకాశం ఉంది.

**తీన్మార్ మల్లన్న పాత్ర:** తీన్మార్ మల్లన్న గతంలో తన యూ ట్యూబ్ ఛానెల్ ద్వారా సర్కారుపై తీవ్ర విమర్శలు చేస్తూ రాజ కీయ దృష్టిని ఆకర్షించారు. 2023 తెలంగాణ శాసనసభ ఎన్ని కల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసినప్పటికీ ఓటమిపాలైన ఆయ న, ఎమ్మెల్సీగా రాజకీయంగా చురుకుగా కొనసాగుతు న్నారు. ఆఖ నాయకులపై ఆయన నిరంతర విమర్శలు ఈ కేసు కు రాజకీయ కోణాన్ని జోడించాయి. 2023 ఎన్నికల్లో అధి కారం కోల్పోయిన కాంగ్రెస్ సర్కారు నుండి రాజకీయ ఒత్తిడిని ఎదు ర్కొంటోంది. తీన్మార్ మల్లన్న వంటి నాయకుల ఆరోపణలు, కేసులు నాయకుల రాజకీయ ఇమేజ్‌పై ప్రభా వం చూపుతు న్నా యి. కేటీఆర్ మరియు జగదీశ్ రెడ్డి వంటి ప్రముఖ నాయ కుల పై కేసులు వారి రాజకీయ భవిష్యత్తును సవాలు చేస్తున్నాయి.

**సైబర్ నేరాలపై చట్టాలు**

ఈ కేసు సైబర్ నేరాలకు సంబంధించిన చట్టాల అమలు, వాటి సవాళ్లను తెలియజేస్తుంది. నకిలీ వీడియోల సృష్టి విడుదల సైబర్ నేరాల కింద పరిగణించబడుతుంది, కానీ దీనికి సంబంధించిన ఆధారాల సేకరణ మరియు నిరూపణ సంక్లిష్టమైనవి. ఈ కేసు సైబర్ క్రైమ్ విచారణలో సాంకేతిక నైపుణ్యం యొక్క ప్రాముఖ్యతను ఒడ్డి పెడుతుంది.

# నిజాంపేట్ కార్పొరేషన్ మున్సిపల్ కార్మికుల మహా ధర్నా

**రెండు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వటానికి హామీ**

**కార్మికుల-పోరాట ఫలితం**

**ఏ .అశోక్ సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు**



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 28(వాయిస్ టుడే): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న పారిశుధ్య మరియు ఇతర కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాల కొరకు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రగతి నగర్ లోని కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉదయం ఐదు గంటల నుండి కార్మికులు విధులు బహిష్కరించి నిరవధికంగా మహాధర్నా నిర్వహించటం జరిగింది. గత రెండు వారాలుగా వేతనాలు మరియు అనేక సమస్యల పరిష్కారం కొరకు కమిషనర్ కలిసి రెండు పర్యాయములు వినతిపత్రం సమర్పించి సమస్యల పరిష్కారం కొరకు సామరస్యంగా చర్చించడం జరిగింది. కమిషనర్ వేతనములు ట్రెజరీల ద్వారా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆ ప్రక్రియ ఆలస్యం అయినందువలన వేతనాలు సమయా నికి ఇవ్వలేకపోయామని చెప్పారు. కావున సిఐటియు గా ట్రెజరీల నుంచి కాకుండా జనరల్ ఫండ్ నుంచే వేతనాలు ఇవ్వాలని డిమాండ్తో ధర్నా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ అశోక్ మరియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మికుల యొక్క న్యాయమైన సమస్యల పరిష్కారం చేయవలసిన అవసరం కమిషనర్ పై ఉందని తెలియజేశారు. రెండు మాసములుగా జీతాలు లేక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కావున వెంటనే జనరల్ ఫండ్ నుంచి ఈరోజే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విధులను బహిష్కరించి చెల్లించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. కొంతమంది కార్మికులకు పిఎఫ్ ఎంతో కాలంగా కట్టయ్యి వేతనాలు వస్తున్నప్పటికీ గత నాలుగు ఐదు మాసాలుగా పిఎఫ్ సమస్యలను ఎత్తిచూపుతూ వారికి వేతనాలు చెల్లించటం లేదు . ఇంతకాలం ఏ విధంగా వారికి వేతనాలు చెల్లించారనీ ప్రశ్నించారు.ఇది పచ్చి దుర్మార్గమన్నారు వెంటనే వీరి యొక్క పిఎఫ్ ఖాతాలకు సంబంధించిన సమస్యలు పరిష్కారం చేసి వారి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అంతేకాకుండా కార్మికుల పని ప్రదేశాల్లో ప్రమాదాలకు గురైనప్పుడు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ,వారికి భద్రత చర్యలు చేపట్టాలని కోరారు. ప్రమాదాలలో దెబ్బలు తగిలి విధులు నిర్వహించలేని కార్మికులకు ఆ రోజులన్నిటికీ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.వేసవి అయినందువలన కార్మికులు మండుటెండలో పనిచేస్తున్నారని వారికి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా జిహెచ్ఎంసిలో అమలవుతున్న విధంగా పని గంటలు అమలు చేయాలని డిమాండ్ చేశారు . మధ్యాహ్నం12 గంటలకల్లా పని బంద్ పెట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇంతవరకు సక్రమమైన పద్ధతిలో వారాంతపు సెలవులను అమలు చేయట్లేదు అని కచ్చితంగా వారాంతపు సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లుగా పని చేస్తున్న స్తున్న కార్మికులకు డ్రైవర్ వేతనం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నిసార్లు విన్నవించిన కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ ఆదేశాలతో మేనేజర్ పవన్ కుమార్ ధర్నా ఉద్దేశించి డిమాండ్స్ పరిష్కారం కోసం కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది. వేతనాలు ట్రెజరీ ద్వారా కాకుండా జనరల్ ఫండ్ నుంచి ఇస్తామని హామీ ఇచ్చారు. సాధ్యమైనంత వరకు ఈరోజు సాయంత్రం కి ఒక నెల వేతనం వేస్తామని లేనిపక్షంలో మే రెండవ తేదీ రెండు మాసాలు పెండింగ్ వేతనం కార్మికుల అకౌంట్స్ లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా వారం పది రోజుల్లో కార్మికులకు ఐడి కార్డ్స్ తయారుచేసి ఇస్తామన్నారు. మిగిలిన అన్ని సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు కార్మికులతో చర్చించి రెండో తేదీ కల్లా రెండు నెలల వేతనం ఇవ్వకుంటే మరల మూడవ తేదీ నుంచి విధులు బహిష్కరించి కార్మికులందరూ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అధికారులకు తెలియజేయడం జరిగింది . ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి సీనియర్ నాయకులు యేసు రత్నం , జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ , మున్సిపల్ రంగం నాయకులు హరినాథ్ , మండల నాయకులు పి శ్రీనివాస్ ధర్నాలో పాల్గొని వారి యొక్క సంఘీభావం తెలియజేశారు. ధర్నా ఉద్దేశించి ప్రగతినగర్ మూడో డివిజన్ మాజీ కార్పొరేటర్ బి వెంకట రామయ్య , సిఐటియు సీనియర్ నాయకులు జి వెంకటరాజ్యం వారి యొక్క సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు పి పెంటయ్య నాయకులు నరసింహ శ్రీను నరసమ్మ పుష్పమ్మ నారాయణ మనీ మహిపాల్ వెంకన్న మద్దిలేటి చెన్నయ్య పాల్గొన్నారు.



## కాటి కాపరులకు ఆరోగ్య బీమా కార్డులు ఇవ్వాలి

**మాల బ్యాగరి కాటి కాపరి సంఘం**

**వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు -ఎత్తేపు కేశవులు**

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 28(వాయిస్ టుడే): నేడు జగద్గిరిగుట్ట నల్లమల గిరి ప్రసాద్ విజ్ఞాన కేంద్రం (సిపిఐ) కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ మాల బ్యాగరి కాటి కాపరి సంఘం సమావేశం కత్తుల దుర్గయ్యా అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షులు ఏతేపు కేశవులు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుడు కే.సి.ఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాలు పాలించిన గాని బ్యాగరులకు ఎలాంటి ఉపయోగం లేదు,కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి కాస్త పడితే కనీస గౌరవం కూడా దక్కలేదని వాపోయారు.ఎలాంటి రోగాలొచ్చిన శవాలనైనా మేము ఖననం చేస్తామని,విషవాయువులు పీల్చి మాకు జబ్బులు వస్తే హాస్పిటల్ బిల్లులు కట్టాలంటే మా జేబులకు చిల్లులు పడుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బ్యాగరి పని చేసే వారినీ గుర్తించి ఇల్లు లేని వారికి బేషరతుగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని,ప్రతి ఒక్కరికి ఆరోగ్య శ్రీ తో సంబంధం లేకుండా స్పెషల్ ఆరోగ్య బీమా కార్డులు కుటుంబమందరికి వర్తించేలా ఇవ్వాలని కాటి కాపరుల పిల్లల చదువులకు రాయితిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నగర్ కార్యదర్శి శ్రీను, రాష్ట్ర నాయకులు వెంకట స్వామి,పోచయ్య, రవి,లక్ష్మమ్మ,నాగరాజు, జల్లా వెంకటేష్, కొంగరి నరహరి,మోహన్,కత్తుల సోమనాథ్ తదితరులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పండిణీ

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్**



కూకట్ పల్లిబీ ఏప్రిల్ 28(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ ప్రాంతానికి చెందిన తుక్కి శెట్టి.యోగేశ్వర్ కు రూ. 60 వేలు, బాలానగర్ ప్రాంతానికి చెందిన వెంకటాద్రి రాజేశ్వరి కు 32 వేలు, అల్లాపూర్ కి చెందిన అబేదబిరూ. 60వేలు, మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ చెందిన కుక్కల బుజ్జమ్మ రూ. 31 వేల మంజూరైన చెక్కులను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ రూ.1,83,500/- రూపాయలు మంజురు అయ్యాయి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం బాదిత కుటుంబాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, మేకల రమేష్, రాజేందర్, రాజు, వరహాల స్వామి, కిట్టు, శివ, అస్లాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, మేకల రమేష్, రాజేందర్, రాజు, వరహాల స్వామి, కిట్టు, శివ, అస్లాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి అప్పన్న హస్తం అందించిన నీలం మధు

**బీఆర్ఎస్ సభకు వెళ్లి వస్తూ కూలీలను డీ కొట్టిన కారు...**

**సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ క్రాసింగ్ వద్ద యాక్సిడెంట్..ఇద్దరు దుర్మరణం..**

**తక్షణ సహాయం కింద ఆర్థిక సహాయం అందించిన నీలం..**

**ఎన్ఎంఆర్ యువసేన తెలంగాణ సభ్యుల ద్వారా సహాయం అందజేత..**

**మృతుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఆదుకోవాలని డిమాండ్...**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ఆపదలో ఉన్న వారికి అప్పన్న హస్తం అందించి ఆదుకుంటానని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ మరోసారి నిరూపించారు. రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన మృతుడి కుటుంబానికి భరోసా ఇస్తూ తక్షణ సహాయం కింద యాభై వేల రూపాయల ఆర్థిక సహాయం ఎన్ఎంఆర్ యువసేన తెలంగాణ సభ్యుల ద్వారా అందించారు. ఆదివారం వరంగల్ లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు హాజరై తిరిగి వస్తూ అజాగ్రతతో వేగంగా వస్తున్న కారు ఇద్దరు వ్యక్తులను డీ కొట్టి రెండు కుటుంబాలను రోడ్డున పడేశారు.

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ క్రాసింగ్ వద్ద బస్వాపూర్ గ్రామానికి చెందిన బండోజు గణేష్ చారి..తాడెం సారయ్య ముదిరాజ్ సిద్దిపేటలో పని ముగించుకొని తిరిగి బస్వాపూర్ గ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యలో రాంపూర్ క్రాసింగ్ వద్ద నిన్న రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో బిఆర్ఎస్ సభ ముగించుకుని తిరిగి వస్తున్న బీఆర్ఎస్ బోధన్ నియోజకవర్గ కార్యకర్తల తూఫాన్ వాహనం బస్వాపూర్ గ్రామస్థులు ప్రయాణిస్తున్న బైక్ని ఢీకొనడంతో జరిగిన యాక్సిడెంట్ లో హుస్నాబాద్ మండల్ బస్వాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు గ్రామస్థులు మృతి చెందారు. తాడెం సారయ్యకు భార్య రేణుక ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు..

ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న సారయ్య కుటుంబానికి నీలం మధు బాసటగా నిలిచాడు. తక్షణ సహాయం కింద యాభై వేల రూపాయలు అందించారు. ఈ ప్రమాదం విషయంలో బీ ఆర్ ఎస్ పార్టీ సైతం మానవతా దృక్పథంతో ఆలోచించి మృతుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోహెడ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య. కరీంనగర్ జిల్లా మత్స్య సహకార సంఘాల వైస్ చైర్మన్ పెసర కుమారస్వామి, మీర్జాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మహేందర్, హుస్నాబాద్ మండల్ మత్స్య సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, రంజిత్, మహేష్,శేఖర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## పటాన్చెరులో 12 కోట్ల రూపాయలతో ఇండోర్ సబ్ స్టేషన్

**నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.**

**సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన**

పటాన్చెరు : పెరుగుతున్న జనాభాకు అణుగుణంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరువు పట్టణంలో 12 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణం చేస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

పటాన్చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో 12 కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా పటాన్చెరువు పట్టణంలో ఇండోర్ సబ్స్టేషన్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. పాశమైలారం నుండి నేరుగా నూతన సబ్ స్టేషన్ కి ప్రత్యేక లైను వేయడంతో పాటు పటాన్చెరు, రామచంద్రాపురం పట్టణాలకు నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ లో 100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 132 కెవి సబ్స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు ఎంపీడీవో యాదగిరి, విద్యుత్ శాఖ ADEలు సంజీవ్, నాగరాజు, రవికాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నివర్తి దేవ్, అంతిరెడ్డి, అంజిరెడ్డి, గోపాల్ రెడ్డి, షకీల్, ఐలేష్, హమీద్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ ఆకుల సౌజన్యకు పీహెచ్డీ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని ఆకుల సౌజన్యను పీహెచ్డీ వరించింది. 'బయోఇన్ఫర్మేటిక్స్ మెథడాలజీ, ఇన్ విట్రో ఫార్మకోలాజికల్, ఇన్ వివో టాక్సికాలజికల్ మూల్యాంకనం ద్వారా క్యాన్సర్ వ్యతిరేక సీసం గుర్తింపు'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.

డాక్టర్ సౌజన్య అధ్యయనం క్యాన్సర్ చికిత్స యొక్క క్లిష్టమైన ప్రపంచ సవాలును పరిష్కరిస్తుందన్నారు. అధిక విషపూరితం, ఉద్భవిస్తున్న ఔషధ నిరోధకత వంటి ప్రస్తుత చికిత్సల పరిమితులను గుర్తించి, ఆమె అధ్యయనం ఇంటిగ్రేటెడ్ ఇన్-సిలికో, ఇన్-విట్రో విధానం ద్వారా నూతన యాంటీ కాన్సర్ సమ్మేళనాల గుర్తింపు, మూల్యాంకనంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్టు తెలియజేశారు. ఈ పరిశోధన 2-బ్యూటైల్-3-(3,5-డయోడో-4-హైడ్రాక్సీబెంజాయిల్) బెంజోఫ్యూరాన్ యొక్క ఆశాజనకమైన క్యాన్సర్ వ్యతిరేక అభ్యర్థి సామర్థ్యాన్ని ప్రధానంగా సూచిస్తుందన్నారు. తక్కువ విషపూరితం, బలమైన కణ మరణం (అపోప్టోటిక్) కార్యకలాపాలను ప్రదర్శిస్తుంది, మరింత ప్రభావవంతమైన, సురక్షితమైన చికిత్సల అభివృద్ధికి మార్గం సుగమం చేస్తోందని తెలిపారు. డాక్టర్ సౌజన్య సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ సౌజన్య విజయం అత్యాధునిక పరిశోధన, విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడంలో గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తోందని తెలిపారు.

## గాంధీ కుటుంబంపైన కేసీఆర్ వ్యాఖ్యలు దుర్మార్గం

**దేశ సమైక్యత కొరకు ప్రాణాలు కోల్పోయిన ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ దే**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో తెలంగాణ రాష్ట్ర%శీ% లొ పెట్టుబడులు ఉద్యోగాలు రైతాంగ ప్రజా సంక్షేమ%శీ% తొ అభివృద్ధి చెందుతుంటే ఓర్వకనే మాజీ ముఖ్యమంత్రి కే సి ఆర్ నిన్నటి సభలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఆరోపణలు ప్రజల ను వంచించిన%శీ%దు కే చికోట్టి తిరస్కరించిన తెలంగాణ సమాజం కొల్కురి నరసింహ రెడ్డి అధ్యక్షులు సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి పటాన్ చేరు పట్టణ కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి పటాన్ చేరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోల్కురి నరసింహ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి పెట్టు బడులతో 2లక్షల కోట్ల రూపాయలు రాష్టానికి తీసుకు రావడం 80 వేల ఉద్యోగాలు కల్పించడం రైతు రుణమాఫీ ఏకధాటిగా రైతులకు 25 వేల కోట్ల రూపాయలు 40 లక్షల మంది రైతులకు రుణమాఫీ ఒక్క పటాన్ చేరు నియోజక వర్గంనికి నెలకు ఆర్టీసి మహిళల కు 4 కోట్ల రూపాయల మేర ఉచిత బస్సు ప్రయాణం 8 వేల మంది గృహనీలకు 500 లకే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల విద్యుత్ నెలకు కోటి 20 లక్షల రూపాయల ఉచిత బిల్లు మాఫీ రైతులకు సన్నులకు 500 మద్దతు ధర తెల్లరేషన్ కార్డు ప్రజలకు సన్న బియ్యం ఇందిరమ్మ ఇల్లు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఇలా అనేక పథకాల తో రాష్టం అభివృద్ధి లో దూసుకు పోతుంటే ఓర్వలేకనే బి ఆర్ ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ పైన ని%శీ%ధలు అని అన్నారు గాంధీ కుటుంబం పైన కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకొవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి మాజీ పీసీసీ కార్యదర్శి మతీన్ పట్టణ కాంగ్రెస్ నాయకులు సాయిలు ముదిరాజ్ సుధాకర్ అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి.. దేశానికే రోల్ మోడల్

**జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా అమలు..**

**3వ తేదీన రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు**

**అధికారులు తప్పు చేస్తే చర్యలే..**

**రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం..**

**మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్ అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కే.ఆర్ నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చామని చెప్పారు. ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చామని, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన చట్టాన్ని అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోగపడేలా చట్టాలను అమల్లోకి తీసుకువస్తుందన్నారు. ఈ చట్టంలో ఫలితాలను చూడాలని రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి చట్టం పై రాష్ట్రం లోని అన్నీ మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. భూ సమస్యలున్న మీ ఇంటి వద్దకే రెవెన్యూ అధికారులను పంపించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి వాటిని పరిష్కరిస్తారని చెప్పారు. 2020లో వచ్చిన ధరణి చట్టానికి భూ సమస్యలను పరిష్కరించే ఎలాంటి రూల్స్ లేవన్నారు. ప్రతీ భూ సమస్య పరిష్కారానికి భూభారతి చట్టంలో మార్గాలు ఉన్నాయని చెప్పారు. సాదా బైనమా అంశాలను ధరణిలో పొందుపరచలేదని, ధరణి విషయమై భూ సమస్యల పరిష్కారం కోసం కోర్టుల వరకు వెళ్లినా పరిష్కారం కాలేదని మంత్రి చెప్పారు.

### తప్పులు చేస్తే చర్యలే..

రైతులకు ఒక్క పైసా కూడా ఖర్చు లేనివిధంగా భూ భారతి చట్టం ద్వారా భూ సమస్య పరిష్కారానికి ఉపయోగ పడుతుందన్నారు. అప్లికేషన్ ఫారాన్ని అధి కారులే అందజేస్తారని అన్నారు. భూ సమస్యలు శాశ్వతంగా సులువుగా పరిష్కారమయ్యే విధంగా భూభారతి చట్టం రూపొందించినట్లు చెప్పారు. ఈనెల 30వ తేదీ నాటికి అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై రైతు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో పైలెట్ గా ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని భూ భారతి చట్టం ద్వారా పరిష్కార మార్గాలను అధికారులు తెలియజేస్తారన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం మండలాల్లో భూభారతి చట్టం సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 3న ప్రతీ రెవెన్యూ గ్రామంలో భూ సమస్యల పరిష్కారానికి చట్టం ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో చట్టాలను అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలులో అధికారులు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అధికారులు ఎక్కడైనా తప్పు చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

### ప్రతిష్టాత్మకంగా ఇండ్లు..

రాష్ట్రంలో అప్పుల భారం ఉన్నా కూడా పేదవాడి కలను సాకారం చేసేందుకు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. పేదవారికి చెందిన భూమిని పేదవారికే ఇచ్చేందుకు భూ భారతి చట్టం తోడ్పడుతుందన్నారు. ఏ ఒక్క నిరుపేద రైతన్న ఏ ఆఫీస్ చుట్టూ తిరగనవసరం లేదని, మీ ముందుకే అధికారులు వస్తారని మంత్రి అన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, 20 లక్షల ఇళ్లను కట్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. మొదటి విడతలో నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం అత్యంత నిరుపేదలకు అందిస్తుందన్నారు. తమది పేదల ప్రభుత్వం అని పేర్కొన్నారు. సన్న బియ్యం మాదిరిగానే భూభారతి చట్టంతో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంద న్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఎన్ని ఇబ్బందులు ఉన్నా చిత్తశు ద్ధితో ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

### భవిష్యత్ కోసమే భూ భారతి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం.. విశ్వాసమని చెప్పారు. రైతులకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించి హక్కులను ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభించగా గత ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని, తమ ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టులు పూర్తి చేస్తుందన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఎక్కడ కూడా భూ సమస్యల పరిష్కారానికి భూభారతి అద్భుత చట్టం అని అన్నారు. ఎల్కతుర్తిలో భూ భారతి చట్టంపై సదస్సు ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామని, రైతన్నలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే పేద ప్రజల ఇళ్లల్లో సన్న బియ్యం, ఉచిత విద్యుత్ వచ్చిందన్నారు. వీటితోపాటు గ్రామాలలో మొదటి దశలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అన్నారు. భవిష్య త్తులో భూ సమస్యలు తలెత్తకుండా ఉండాలని ఉద్దేశం తోనే భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని అన్నారు.

ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన సబ్సిడీ 2.50 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, మేయర్, గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం

### మాజీ ఎంపీ నామ కృతజ్ఞతలు

ఖమ్మం , ఏప్రిల్ 28 ( వాయిస్ టుడే): బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రజల మద్దతుతో విజయవంతం అయ్యిందని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది తరలివచ్చి పాల్గొనడం బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని మరోసారి స్పష్టంగా వెల్లడించిందన్నారు. పార్టీ అధ్యక్షుడు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు దిశా నిర్దేశ్యం ఈ సభలో చెప్పిన మాటలు ప్రతి కార్యకర్తకు, ప్రతి నాయకుడికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి పది ఏళ్ల బీఆర్ఎస్ పాలన ద్వారా రాష్ట్రాభివృద్ధికి బీఆర్ఎస్ చేసిన చరిత్రాత్మక కృషిని ఈ సభ ద్వారా గుర్తు చేసుకోవటం జరిగింది అన్నారు. ఈ సభ విజయానికి కారణమైన ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు మరి ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన గులాబీ శ్రేణులకు నామ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సభ విజయవంతం కావడమే కాదు, భవిష్యత్తులో బీఆర్ఎస్ నాయకత్వంలో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రతి ఒక్కరి అభిలాష స్పష్టమైందని సభ విజయవంతానికి శ్రమించిన బీఆర్ఎస్ నాయకులు, జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు పని చేసిన కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, యువజన విభాగం, అన్ని అనుబంధ సంఘాల ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో ప్రజల ఆశయాలను నెరవేర్చడమే బీఆర్ఎస్ లక్ష్యమని ప్రజల అభిమానం తో మరింత బాధ్యతాయుతంగా ముందుకు సాగుతామన్నారు.



## వక్ఫ్ చట్టం రాజ్యాంగ వ్యతిరేకం

**రద్దు చేసే వరకు విశ్రమించం**

**కలిసికట్టుగా ఉద్యమాలు చేద్దాం.**

**ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఖమ్మం**

ఖమ్మం , ఏప్రిల్ 28 ( వాయిస్ టుడే ): రాజ్యాంగానికి వ్యతిరేకమైన వక్ఫ్ సవరణ చట్టం 2025 ను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసేవరకు విశ్రమించమని , చట్టం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం చేసుకునేంతవరకు కలసికట్టుగా ఉద్యమాలు చేద్దామని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఖమ్మం యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మదర్ సే దారుల్ ఉలుమ్ లో నిర్వహించిన సమావేశంలో నిర్ణయించారు. మొహమ్మద్ ఇలియాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు మసీదుల ఇమాములు , బాధ్యులు , ఇతర సంఘాల బాధ్యులు పాల్గొనగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఖమ్మం యూనిట్ సభ్యులు మౌలానా మొహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాష్మీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ వ్యతిరేకం , దీనికి వ్యతిరేకంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపునిచ్చిన ప్రకారం మనం తొలి దశ ఉద్యమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో రెండవ దశ కార్యక్రమానికి బోర్డు ఇచ్చిన కార్యాచరణలను కూడా అంతే స్థాయిలో విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ..... ఈ విషయంలో మసీదుల ఇమాములు , బాధ్యులు తమ అమూల్యమైన సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈనెల 30వ తేదీన రాత్రి 9:00 నుండి 9 : 10 వరకు కరెంటును ఇళ్లలో నిలుపుదల చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పలు మసీదుల ఇమాములు, బాధ్యులు వివిధ రకాల సలహాలు , సూచనలు ఇచ్చారు. సాధారణ ప్రజలకు కూడా వక్ఫ్ అంటే అర్థమయ్యేలా తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. గత కార్యక్రమాలలకు ఏ విధంగా సహ కారం అందించామో అదేవిధంగా రేపటి కార్యక్రమాల కు కూడా సహకరిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసుకునేంతవరకు ఉద్యమంలో పాల్గొంటామని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సభ్యులు మహమ్మద్ సాదిక్ , మహమ్మద్ అజారుద్దీన్ , మహమ్మద్ అసద్, జైనుల్ పాషా లతోపాటు పలు మసీదుల ఇమామ్ లు , బాధ్యులు షేక్ అబ్దుల్ రషీద్ , సుబూర్, సీనియర్ న్యాయవాది జహీర్ అలీ , ముఫ్తీ షూజావుద్దీన్ , మౌలానా అబ్దుల్ హక్ , మౌలానా షేక్ ముజాహిద్ (మధిర ) , మౌలానా ఆరి ఫ్ , మౌలానా గని , హాఫిజ్ సలీం , మౌలానా సర్వర్ , మహమ్మద్ రజబలి , ఇబ్రహీం , ముజమిల్ , నజీర్ సాబ్ , మౌలానా హిదాయతుల్లా, ఎంపీజే ఖాసీం పాల్గొన్నారు.



## నీట్ ప్రవేశ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం , ఏప్రిల్ -28 ( వాయిస్ టుడే): వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్షను జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసి నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్, అదనపు డిసిపి ప్రసాద రావు తో కలిసి, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మంజిల్లా పరిధిలో మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష రాసే 2739 మంది విద్యార్థుల కోసం 6 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించామని అన్నారు.

పరీక్షకు ఒక రోజు ముందే పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు. మే 4న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1-30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వాలని, మధ్యాహ్నం 1-30 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని, 1-40 లోపు విద్యార్థులు డాక్యుమెంట్ వెరిఫికేషన్ (ఐడి కార్డు అలాటెడ్ సెంటర్) పూర్తి చేసుకుని పరీక్ష హాల్ కు చేరుకోవాలని సూచించారు. నీట్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నీట్ జిల్లా నోడల్ అధికారి నరేంద్ర కుమార్, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఎస్ఇ ట్రాన్స్కో శ్రీనివాసా చారి, తహశీల్దార్లు రవి కుమార్, రాంప్రసాద్, విల్సన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## న్యూ లక్ష్మీపురం అంగన్వాడిలో గ్రాడ్యుయేషన్ డే

ముదిగొండ మండలం ఏప్రిల్ 28 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు, ఈ.సీ.సీ.ఈ డే 50 పిల్లల్ని అంగన్వాడి నుండి ప్రైమరీ స్కూల్ కి సిద్ధం చేసి వారికి సర్టిఫికెట్లు మరియు అటెండెన్స్ అండ్ మెరిట్ కార్డ్స్ ఇచ్చారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సూపర్వైజర్ గోపమ్మ, ఏఎన్ఎం రత్నకుమారి పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాల్లోనూ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు షహనాజ్,శోభ, ఎలిశమ్మ మరియు పిల్లల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ విగ్రహానికి పార్ట్ టైం అధ్యాపకుల వినతి

కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 28: తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణ పార్ట్ టైం అధ్యాపకులు ఏడవ రోజు సమ్మెలో భాగంగా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు మాట్లాడుతూ, గాంధీ దృష్టిలో విద్య అనేది సమానత్వం సాధించడానికి ఒక సాధనమని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గాంధీ అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయాలలో పనిచేసే అధ్యాపకుల విద్య దేశాభివృద్ధికి తోడ్పడుతుందనీ, అలాంటి విశ్వవిద్యాలయాలలో నేడు పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని అన్నారు. తమకు ఇప్పటివరకు కనీస వేతనం కూడా లేదని అన్నారు. జి.ఓ 21 ని సవరించి తమ సర్వీసులను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇకనైనా పార్ట్ టైం అధ్యాపకుల న్యాయపరమైన డిమాండ్లను గుర్తించి తమకు న్యాయం చేయాలని అన్నా రు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

## వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ జాతీయ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ బాలు

కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 28: వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ జాతీయ స్థాయి పురస్కారాన్ని గోదావరిఖని లో కామారెడ్డి రక్తదాతల సమూహ వ్యవస్థాపకుడు,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డ్ గ్రహీత డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి,నిజామాబాద్ జిల్లాలో తలసేమియా వ్యాధితో 200 ల మంది బాధపడుతున్నారని వారు. చికిత్స నిమిత్తమై హైదరాబాద్,నిజామాబాద్ కు వెళ్లడం జరుగుతుందని వారి ప్రాణాలను కాపాడాలంటే 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం అని,వారి ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాలులను ఏర్పాటు చేసి 2500 ల యూనిట్ల రక్తాన్ని సేకరించి అందజేసినందుకు గాను ఈ పురస్కారాన్ని అందజేయడం జరిగిందని,ఈ సంస్థ నిర్వాహకులు డాక్టర్ సురభి శ్రీధర్,సహకరిస్తున్న రక్తదాతలకు,మీడియా ప్రతినిధులకు,కృతజ్ఞతలు తెలియజేశారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 29 ఏప్రిల్ 2025



## హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా వేతనాలివ్వాలి

రామకృష్ణాపూర్ ఏప్రిల్ 28 (వాయిస్ టుడే): సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా కనీస వేతనం 23,275/- రూపాయలుగా చెల్లించాలని, సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ లోని లేబర్ కమిషనర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు కనీస వేతనాల సలహా మండలి సభ్యులు ఎండి యూసఫ్, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం డి అక్బర్ అలీ లు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ ఆయన సింగరేణిలో దాదాపు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, వారికి కనీస వేతనాలు అందడం లేదన్నారు. గత ప్రభుత్వంలో పది సంవత్సరాలలో ఒక్కసారి కూడా కనీస వేతనాలు పెరుగక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతన సలహా మండలి ద్వారా హైకోర్టు తీర్పును అనుసరించి కనీస వేతనం అన్ స్కిల్డ్ కార్మికులకు 23, 775 /-, సెమీ స్కిల్స్ కార్మికులకు 27,934/ , స్కిల్డ్ కార్మికులకు 31,564/- హైలీ స్కిల్డ్ కార్మికులకు 35,664 రూపాయలుగా నిర్ణయించి సింగరేణిలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. చట్టబద్ధంగా కాంట్రాక్టు కార్మికులకు రావలసిన లివులు, సిక్కులు, పైడ్ హాలిడేస్ తదితర మౌలిక సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులందరి ఈఎస్ఐ అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ కార్మికుల పర్వదినమైన మేడే సందర్భంగా మే1న కనీస వేతనాలు పెంచి, కాంట్రాక్టు కార్మికులందరికీ మేడే కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు అఫ్రోజ్ ఖాన్, యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ క్రిస్టోఫర్, కార్యవర్గ సభ్యులు దొడ్డిపట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




## అవినీతి రహిత పాలనే లక్ష్యం: ఎమ్మెల్యే వివేక్

రామకృష్ణాపూర్ ఏప్రిల్ 28 (వాయిస్ టుడే): నియోజకవర్గంలో అవినీతి రహిత పాలన అందించే లక్ష్యంతో పనిచేస్తున్నానని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బీమా గార్డెన్ లో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, టీపీసీసీ పరిశీలకులు జంగా రాఘవరెడ్డి, రాంభూపాల్, డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 900 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను ప్రజలకు అందించామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఏడాదిన్నర కాలంలో 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అవినీతి రహిత పాలన లక్ష్యంగా పనిచేస్తూ, ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు అర్హులకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి పేదవాడికి మూడు పూటలా భోజనం చేసే అవకాశం కల్పించామన్నారు.గత బీఆర్ఎస్ పాలనలో దొడ్డు బియ్యం దందా విచ్చలవిడిగా సాగిందని విమర్శించారు. కెసిఆర్ హయాంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, కాళేశ్వరంప్రాజెక్ట్, మిషన్ భగీరథ స్కీములు కేసిఆర్ అవినీతి పాలనకు నిదర్శనమని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాని పరిధిని పది లక్షల వరకు పెంచి పేదలకు అండగా నిలిచిందన్నారు. సింగరేణి సంస్థలో గతంలో లక్ష ఉద్యోగాలు ఉండగా,కెసిఆర్ హయంలో 60 వేల ఉద్యోగాలు తగ్గాయని, ప్రస్తుతం 42 వేల ఉద్యోగులు మాత్రమే ఉన్నాయన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్షమని, ప్రభుత్వం చేపట్టే పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను దీటుగా ఎదుర్కోవాలని,గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయవాదికి ఘన సన్మానం

హుజూర్నగర్ ఏప్రిల్ 28 వాయిస్ టుడే : హుజూర్నగర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తారీకు నాడు హుజూర్నగర్ బార్ అసోసియేషన్ లో జరిగిన ఎన్నికలలో కోశాధికారిగా ఎన్నికైన హుజూర్నగర్ కి చెందిన సీనియర్ న్యాయవాది ఉప్పల గోపాలకృష్ణమూర్తిని సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బచ్చు రామారావు పెండేలా నాగరాజు వంగవీటి రూపేష్ కొత్త శ్రీనివాస్ ఉప్పల రామ్ నరేష్ బూరుగు శ్రీనివాస్ స్వామి గోపి ఉప్పలంచు సతీష్ పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కరంలో జాప్యం తగదు

**పాలకుల నిర్లక్ష్యంపై పోరాటానికి సిద్ధం కావాలి**

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**తెలంగాణ జర్నలిస్టుల సమస్యల పరిష్కరంలో జాప్యం తగద**

**పాలకుల నిర్లక్ష్యంపై పోరాటానికి సిద్ధం కావాలి**

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**




కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 28: రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయినా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో పాలకులు ఇంకా నిర్లక్ష్యం చేస్తే పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికి జర్నలిస్టులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం కామారెడ్డిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. జిల్లా కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ కృష్ణమాచారి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఇళ్ళ స్థలాల విషయంలో చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యంపై పాత్రికేయుల పోరాటం తప్పదని అన్నారు.

రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఒక్కటే జర్నలిస్టులకు అండగా ఉంటూ సమస్యలపై పోరాడుతుందని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా ఫెడరేషన్ కు జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని, త్వరలో అన్ని జిల్లాల్లో మహాసభలు పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు. రాను రాను జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక, మరోవైపు దాడులు,అవమానాలు పెరిగిపోతున్నాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తినైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్థవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల,పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ పాలకుల పక్షం కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, తాటికొండ కృష్ణ, కార్యదర్శి గంద్ర నవీన్ తదితరులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలను పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఫెడరేషన్ జిల్లా నాయకులు కృష్ణమూర్తి, మోహన్, బి. ప్రవీణ్ గౌడ్, కరుణాకర్, జమాల్ పూర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

### నూతన కార్యవర్గం ఎన్నిక

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం కార్యవర్గాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. జిల్లా అధ్యక్షుడుగా బి. ప్రవీణ్ గౌడ్, కార్యదర్శిగా కె.కరుణాకర్, ఉపాధ్యక్షులుగా జమాల్ పూర్ లక్ష్మణ్, తిరుపతిరెడ్డి, బి.రాకేష్, సంయుక్త కార్యదర్శులుగా సుంకరి సంజీవ్, మామిండ్ల లింగం, కోశాధికారిగా పి.రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా చొప్పదండి స్వాతి, బల్వంత రావు, ధనావత్ రాము తదితరులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.



## యువతకు క్రీడా స్ఫూర్తి ఎంతో ఆత్మ స్థైర్యాన్నిస్తుంది చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల.. ఏప్రిల్ 28(వాయిస్ టుడే)మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ అప్పా జంక్షన్ సమీపంలో గల ది పెవిలీయన్ గ్రౌండ్ లో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొని, విజేతలకు బహుమతులను అందజేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు యువత తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్



చేవెళ్ల...ఏప్రిల్ 28 (వాయిస్ టుడే)శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపూర్ వార్డులో సోమవారం ఎస్ జిపి విలేజ్ ప్రీమియర్ లీగల్ సీజన్ - వన్ క్రికెట్ టోర్నమెంట్ ను మున్సిపల్ కమిషనర్ యోగేష్, సిఐ శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి బ్యాటింగ్ చేసి యువకులను ఉత్సాహపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ గెలుపోటములను పక్కనపెట్టి యువకులు క్రీడల్లో రాణించాలని గెలిస్తే గర్వం, ఓడితే నిరాశ పడకూడదు అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ప్రసాద్( బిట్టు), హరీష్ రెడ్డి లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బొడ్డు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు పాపిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, నందు, శివకుమార్, రాజు, శ్రీనివాస్, మల్లేష్, ప్రతాప్, వెంకటేష్, మోహన్, శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే ఏపీని అత్యున్నత స్థాయిలో అభివృద్ధి చేయడం చంద్రబాబు ధ్యేయం: కేశినేని శివనాథ్

(ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధి)విజయవాడ : రాష్ట్రంలోని డిపెన్స్ అండ్ ఏరోస్పేస్ పాలసీ దేశంలోనే అత్యుత్తమ పాలసీగా వుండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని. ఆ విధంగా పాలసీ రూపకల్పనే చేసేందుక అధ్యయం చేస్తున్నామని, ఢిపెన్స్ అండ్ ఏరోస్పెస్ పరిశ్రమలు ఎపికి తీసుకువచ్చి రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నట్లు ఢిపెన్స్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డిఫెన్స్, ఏరోస్పేస్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ పాలసీ, క్లస్టర్‌ల రూపకల్పన కోసం సోమవారం హెూటల్ వివాంత సెమినార్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.వో మాజీ చైర్మన్ ఏపీ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గౌరవ సలహదారుడు డాక్టర్ జి.సతీశ్ రెడ్డి, ఏపీ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారుగా ఇస్రో మాజీ చైర్మన్ ఎస్పీ సోమనాథ్, ఐ అండ్ సి అండ్ ఎఫ్.పి సెక్రటరీ ఎన్.యువరాజ్ ఐ.ఎ.ఎస్ అధికారి, ఇండస్ట్రీస్ డైరెక్టర్ ఎమ్.అభిషిక్త్ కిషోర్ ఐ.ఎ.ఎస్ అధికారి, జనరల్ ఆఫీసర్ కమాండింగ్ అజయ్ మిశ్రా పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.






అనంతరం ఢిపెన్స్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లో ఏపీ పారిశ్రామిక రంగంలో దేశం లోనే అగ్రగామి ఎదగాలని లక్ష్యం గా పెట్టుకుందన్నారు. అందులో భాగంగానే ఎపిలో ఏర్పాటు కాబోయే డిపెన్స్ పరిశ్రమలు దేశంలోనే ముందు వుండే విధంగా డిఫెన్స్, ఏరోస్పేస్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ పాలసీ, క్లస్టర్ రూపకల్పన అత్యుత్తమ పాలసీ తీసుకురాబోతున్నట్లు తెలిపారు.. ఎపిలో ఉన్న సముద్రతీర ప్రాంతాలు బాగా ఉపయోగడపతాయన్నారు. రాష్ట్రంలోని సహజ వనరులతో పాటు రోడ్డు,రైలు, విమాన మార్గాలతోపాటు జలరవాణాకు అనుకూలంగా వుంటుందన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో వికసిత్ భారత్ లక్ష్యం గా దేశంలో నే వంద శాతం రక్షణ రంగ ఉత్పత్తులు తయారికీ ప్రణాళిక సిద్దం చేశారన్నారు. ప్రస్తుతం దేశంలో 61 శాతం మాత్రమే డిఫెన్స్ అండ్ ఏరో స్పెస్ ఉత్పత్తుల తయారీ అవుతున్నాయి. మిగిలిన 40 శాతం పరిశ్రమలను వృద్ది చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర ప్రదేశ్ 2047 లో భాగంగా డిపెన్స్ పరిశ్రములు ఏరో స్పెస్ క్లస్టర్లు అభివృద్ది కంకణం కట్టుకున్నారని తెలిపారు. రాష్ట్రం భవిష్యత్తులో క్వాంటం కంప్యూటింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు.రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో పారిశ్రామిక జోన్లు ప్రత్యేక క్లస్టర్లు ఏర్పాటు చేయడానికి విధివిధానాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి సలహాదారులు గా ఉన్న డి.ఆర్.డి.వో మాజీ చైర్మన్ ఏపీ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గౌరవ సలహదారుడు డాక్టర్ జి.సతీశ్ రెడ్డి, ఏపీ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారుగా ఇస్రో మాజీ చైర్మన్ ఎస్పీ సోమనాథ్ ల అనుభవం రాష్ట్రంలో డిఫెన్స్ అండ్ ఏరోస్పెస్ పరిశ్రమల అభివృద్ధికి చాలా ఉపయోగపడుతుందన్నారు. రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ డిఫెన్స్ పరిశ్రమలకు హబ్ గా తయారు కానుందని స్పష్టం చేశారు.

ఈ సెమినార్ కి దేశం మొత్తం 17 డిఫెన్స్ పి.ఎస్.యు (డిపెన్స్ పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్ లు వుంటే 7 డిఫెన్స్ పి.ఎస్.యులు వారు హాజరు కాగా, మిగిలిన వారు మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. వీరితో పాటు ఈ సెమినార్ లో గోవా షిప్ యార్డ్ హిందూస్థాన్ షిప్ యార్డ్ , హెచ్.ఎ.ఎల్ రక్షణ రంగానికి సంబంధించిన ప్రతినిధులు హైదరాబాద్ లో వున్న డిపెన్స్ కి పనిచేసి ప్రైవేట్ ఆర్గనైజేషన్స్, విజయవాడ, వైజాగ్ నుంచి ఇండస్ట్రీయలిస్టులు పాల్గొన్నారు.వీరంతా సెమినార్ లో పాల్గొని పాలసీ తయారు విషయంలో సలహాలు సూచనలు అందించారు.

# రైతులకు శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం తీసుకుని వచ్చింది

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



హుజూర్నగర్, ఏప్రిల్ 28 వాయిస్ టుడే : ధరణిలో భూ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో రోజులు ఎదురు చూడాల్సి వచ్చిందని రైతుల సందేహాలను నివృత్తికి రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమలు పరిచారని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ తెలిపారు. సోమవారం హుజూర్నగర్ పట్టణంలోని స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్ నందు రైతులకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తెజస్ మాట్లాడుతూ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని వాటి నియమాలను కూడా తెలిపిందని ఈ విధానం ద్వారా సులువుగా భూ సమస్యల పరిష్కార మార్గం చూపేలా భూభారతి చట్టం ఉందన్నారు రాష్ట్రంలో ఇప్పటికె నాలుగు జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి భూభారతి చట్టాన్ని అమలు చేస్తూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూభారతిచట్టంపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికె ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. భుములకు సంబంధించిన ప్రతి సమస్యను భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు .ప్రతి కమతానికి భూధార్ కార్డును కేటాయించి దీనిలో హద్దులుతో కూడిన మ్యాప్ పొందుపరిచనున్నట్లు తెలిపారు. అలాగే భవతి చేసేటప్పుడు కుటుంబంలోని ప్రతి ఒక్కరికి నోటీసులు ఇచ్చి ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గతంలో జరిగిన కమిటేషన్ల పై అప్పీల్ చేసుకునేందుకు ధరణిలో అవకాశం లేదని కానీ భూభారతిలో ముటేషన్ల పై అభ్యంతరాలు ఉంటే రెండు అంచెలుగా అప్పీల్ చేసుకునేందుకు అవకాశం కల్పించిందనిఅన్నారు.త్వరలో జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసుకుని పరిశీలించిన పిదప జిల్లాలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు తీసుకొని అక్కడికక్కడే కొన్ని సమస్యలు పరిష్కారం చేసి మిగిలిన వాటిని భూభారత్ ద్వారా పరిష్కరించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. భూభారత్ చట్టంపై రెవెన్యూ అధికారులకు శిక్షణ ఇచ్చి పూర్తిగా అవగాహన కల్పించామన్నారు. ముందుగా ఆర్డిఓ శ్రీనివాసులు భూభారతిలోని ఒక్కొక్క అంశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు వివరించారు.అనంతరం తెలంగాణ గీతంతో కార్యక్రమం ప్రారంభించారు. సమావేశం పూర్తి అయిన తరువాత రైతులు తమ సమస్యలను తెలిపే నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేశ్ముఖ రాధిక అరుణ్ కుమార్, డి సి సి బి డైరెక్టర్ డి వెంకటేశ్వర్లు,డిఎఒ రాజేందర్ రెడ్డి, ఏ డి ఏ రవి, ఇన్చార్జి తాసిల్దార్ నాగేందర్, ఎంపీడీవో లావణ్య ,పిఎసిఎస్ చైర్మన్లు శౌర రెడ్డి, జి నాగేందర్, గోపాలరావు ప్రజాప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.



## సుపారీ ఇచ్చి భర్త హత్యకు కుట్ర

కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 28: తన వివాహేతర సంబంధానికి అడ్డస్తున్నాడని భర్తను సుపారీ ఇచ్చి హత్య చేసేందుకు కుట్ర పన్నిన భార్యను, మిగతా 5గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు కామారెడ్డి ఎస్పీ రాజేశ్ చంద్ర తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహిహించిన విలేకరుల సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. మాచారెడ్డి మండల పరిధిలోని ఫరీద్ పేట గ్రామ శివారులో మోటార్ సైకిల్ పై డ్యూటీకి వెళ్తున్న ఘనపురం గ్రామానికి చెందిన సాడెం కుమార్ అనే యువకుడిని ఈ నెల 21న ఇనుపరాడ్లతో దాడి చేసి హత్యాయత్నం చేశారని తెలిపారు. బాధితుడు మాచారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. కామారెడ్డి ఏఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక బ్రుందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేశామన్నారు. దర్యాప్తులో అదుగురు నిందితులను అరెస్ట్ చేసి విచారించగా వారు తమ నేరాన్ని ఒప్పుకున్నారని తెలిపారు. నిందితుల్లో ఫిర్యాదుదారుడి భార్య సాడెం రేణుక కూడా ఉందన్నారు. తుది విచారణలో వివాహేతర సంబంధం నేపథ్యంలో రేణుకు తన భర్త హత్యకు కుట్ర పన్నినట్లు వెలుగులోకి వచ్చిందన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ గ్రామానికి చెందిన ప్రధాన నిందితుడు కాంపల్లి మహేష్ రాజన్న సిరిసిల్లా జిల్లా తంగళ్ల పల్లి గ్రామ సమీపంలోని లలితమ్మ దేవాలయంలో పూజారిగా పని చేస్తున్నారని తెలిపారు. అక్కడే ఘనపురం గ్రామానికి చెందిన సాడెం రేణుకతో పరిచయం ఏర్పడి క్రమంగా వారిద్దరి మధ్య వివాహేతర సంబంధానికి దారి తీసిందన్నారు. రేణుక భర్త కుమార్ తమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని



## ప్రధాని పర్యటనను జయప్రదం చేయండి : యార్లగడ్డ

(కృష్ణా జిల్లా ప్రతినిధి)గన్నవరం : గన్నవరం నియోజకవర్గ అధికారులు, కూటమి నాయకులు సమిష్టి గా పనిచేసి వచ్చేనెల 2వ తేదీ దేశప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పిలుపు నిచ్చారు. ప్రధాని పర్యటన ను జయప్రదం చేసెందుకు చేపట్టాల్సిన చర్యల పై అధికారులు, కూటమి నేతలతో సోమవారం సాయంత్రం గన్నవరంలోని తన కార్యాలయం లోయార్లగడ్డ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులను ప్రారంభించేదుకు వస్తున్న ప్రధాని బహిరంగసభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా చూడాలని కోరారు. సభకు వచ్చే ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ఆహారం, తాగునీరు అందుబాటులో ఉంచుతామన్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు బస్సులు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గం నుండి సుమారు 20 వేలమంది హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు యార్లగడ్డ పేర్కొన్నారు. సభకు ప్రజలను తీసుకువెళ్లే వాహనాల్లో అందరికీ సరిపడా తాగునీరు, ఆహారం ఉంచాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, డిసి చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, ముల్పూరి సాయికళ్యాణి, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ చలమలశెట్టి రమేష్, బీజేపీ రైతుమోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, నాయకులు దయాల రాజేశ్వరరావు, గొడ్డళ్ళ చిన్న రామారావు, బొప్పన హరికృష్ణ, పుట్టా సురేష్, జాస్తి శ్రీధర్, శేషుకుమార్, వేములపల్లి శ్రీనివాసరావు, మేడేపల్లి రమ, బోడపాటి రవికుమార్, ఎండివో స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



## ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలోకి ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలి

### గోత్తి కోయ గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసిన ఆళ్లపల్లి పోలీసులు

### డీఎస్పీ చంద్రబాను

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఆళ్లపల్లి పోలీసులు సోమవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గొత్తి కోయ గ్రామమైన బూస్రాయి గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆ గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీస్ శాఖ తరపున అట్టి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో నివసించే ఆదీవాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి సౌకర్యాలను అందించడంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎల్లవేళలా ముందుంటారని,ఇతర శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.దురలవాట్లకు దూరంగా ఉంటూ గ్రామంలోని యువత మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ సురేష్,ఆళ్ళపల్లి ఎస్సై సోమేశ్వర్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## బైక్‌పై వెళుతున్న డీసీఎం డ్రైవర్ మృతి



కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 28: పాల్వంచ : కామారెడ్డి – సిరిసిల్ల రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ మృతి చెందాడు. పాల్వంచ మండలం సాయిపేట గ్రామానికి చెందిన బొట్ల సంజీవ్ (35) ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. డీసీఎం డ్రైవర్ గా పనిచేస్తున్న బొట్ల సంజీవ్ ఎప్పటి మాదిరిగానే కామారెడ్డిలో డీసీఎం పెట్టి బైక్ పై ఇసాయిపేట గ్రామానికి తిరిగి వస్తున్నాడు. కామారెడ్డి – సిరిసిల్ల రహదారి పై ఉగ్రవాయి మైసమ్మ వద్ద గూడ్స్ ఆటోను వెనుక నుంచి ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్పందించిన స్థానికులు వెంటనే కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని గాంధీ ఆస్పత్రికి పంపించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం తుదిశ్వాస విడవడంతో ఆయన కుటుంబం శోకసంద్రంలో మునిగింది. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. పోలీసులు కేసునమోదు చేసుకొని విచారణ ప్రారంభించినట్లు తెలిపారు.

## ప్రజలకు అండగా నిలుద్దాం

### సిపిఐ నేతలు మొహమ్మద్ మౌలానా, దండి సురేష్

పాలేరు, ఏప్రిల్ 28 (వాయిస్ టుడే ).... ఎర్రజెండా సాక్షిగా ప్రజా సమస్యల పరిష్కారంలో అండగా నిలుద్దాం అని, సిపిఐ పార్టీకి పూర్వ వైభవం తీసుకువద్దామని రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగం నగర్ లో శాఖ మహాసభను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో వారు మాట్లాడారు. గతంలో ఈ ప్రాంతం సిపిఐ పార్టీకి పెట్టని కోటగా నిలుస్తూ ప్రజల పక్షాన పోరాడిందని తెలిపారు.కార్పొరేట్ రాజకీయాలతో వన్నె తగ్గినప్పటికీ నికార్సైన కామ్రేడ్స్ పార్టీకి రక్షణ కవచంలా నిలిచారాని వివరించారు. పార్టీ సభ్యులు ఐక్యమత్యంగా సంఘటితమై బలీయమైన శక్తిగా అవతరించాలని పిలుపునిచ్చారు. అనంతరం 16 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, శాఖ కార్యదర్శిగా రావూరి రామచంద్రయ్య, సహాయ కార్యదర్శిగా ఎన్ నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోతు గడ్డ నాయక్, రావుల శ్రీనివాస్, దేవా నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## బడుగు, బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

రామకృష్ణాపూర్ ఏప్రిల్ 28 (వాయిస్ టుడే): బడుగు,బలహీన వర్గాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ధర్మసమాజ్ పార్టీ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం అందజేశారు. నిజమైన అర్హులను గుర్తించి వారికి మొదటి ప్రాధాన్యత నివ్వాలని, ఎలాంటి అవకతవకలు జరగకుండా ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఏదునూరి రమేష్ ,నాయకులు జనం పెల్లి వెంకటేష్, నందిపాటి రాజు, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకుడు మాదాసు రాజు పాల్గొన్నారు.ం

## బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ధూళిపాళ శ్రీనివాస్ రావుకు ఘన సన్మానం

హుజూర్ నగర్ ఏప్రిల్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి) హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ లో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన అడ్వకేట్ ధూళిపాల శ్రీనివాసరావు ను హుజూర్ నగర్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జర్నలిస్టుల అధ్వర్యంలో ఘనంగా శాలువా గజమాలతో సత్కరించారు. శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కోరుతూ అభినందనలు తెలిపారు.





## కోడిపందాలు,పేకాట,బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి

### రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

### దమ్మపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 28: సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు దమ్మపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.కోడిపందాలు,పేకాట,బెట్టింగు లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ నాగరాజు రెడ్డి,దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# ఏ.ఎన్.ఎం ఉద్యోగాలు సాధించిన గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు

### పలువురి ప్రశంసలు.....




నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 28 : భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు పల్సిశారద(రాంనగర్,నిర్మల్ పట్టణ ప్రాథమికఆరోగ్యకేంద్రంలో),జువేకర్ శ్రీదేవి(భైంసా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో) నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాంలో ఏఎన్ఎం ఉద్యోగాలు సాధించడం జరిగింది.ఈ సందర్భంగా వీరిని కళాశాల యాజమాన్యం శాలువాతో ఘనంగా సత్కరించారు.ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ తాము పదవ తరగతి పూర్తి కాగానే గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎం.పి.హెచ్.డబ్ల్యూ (ఫిమేల్) కోర్సును పూర్తిచేసుకుని,కోర్సుతో పాటు కళాశాల యాజమాన్యం కల్పించిన వైద్య శిక్షణతో తాము ఉద్యోగాలు సాధించడానికి ఎంతగానో దోహద పడిందని తెలిపారు.అంతేకాకుండా తమ ఉద్యోగ సాధనలో సహకరించిన తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ వృత్తి విద్య కోర్సుల ద్వారానే స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు సాధ్యమవుతాయని తెలిపారు.ఏఎన్ఎం ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.శారద ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు ముష్కం ప్రసన్న రాణి మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,అధ్యాపకులు సంతోష్, తదితరులు ఉన్నారు.